# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ : 19.04.2018.**

## 'ధర్మపోరాట దీక్ష' సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ ది.20.04.2018న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తలపెట్టనున్న ధర్మ పోరాట దీక్ష సందర్భంగా నగరంలోని వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు ఈ క్రింద సూచించిన ట్రాఫిక్ మళ్ళింపులు చర్యలు మరియు పార్కింగ్ ఏర్పాట్లు చేయడమైనది.

1) ది.20.04.2018న ఉదయం 6 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియాని వచ్చే వాహనాలు నగరంలో వివిధ ప్రాంతాల నుండి బయలుదేరి ఆర్.టి.ఏ. జంక్షన్ నుండి రెడ్‌సర్కిల్ మధ్య వారి వాహనాలు నిలుపుకుని, దీక్షకు విచ్చేసేవారు స్టేడియం వెస్ట్‌గేట్ నుండి లోనికి ప్రవేశించాలి. సదరు వాహనాలు అన్నీ కూడా రెడ్ సర్కిల్–శిఖామణి సెంటర్–మధుచౌక్–మధర్ థెరీసా బొమ్మ మీదుగా పార్కింగ్ ప్రదేశాలైన సిద్ధార్ధ పబ్లిక్ స్కూల్ గ్రౌండ్, సిద్ధార్ధ అకాడమీ గ్రౌండ్, సిద్ధార్ధ మేనేజ్‌మెంట్ గ్రౌండ్, గవర్నమెంట్ ఐ.టి.ఐ/పాలిటెక్నిక్ కళాశాల మరియు లయోలా కళాశాల గ్రౌండ్‌లో పార్కింగ్ చేయాలి. ఈ వాహనాలు తిరిగి వెళ్ళేటప్పుడు శిఖామణి సెంటర్–వాటర్ ట్యాంక్ రోడ్డులో స్టేడియం ఈస్ట్ గేట్ వద్ద సదరు వాహనాలలో వచ్చిన వారిని ఎక్కించుకుని గమ్యస్థానాలకు వెళ్ళాలి.

2) ది.20.04.2018న ఉదయం 10 గంటలకు సి.ఆర్.డి.ఏ. గుంటూరు జిల్లా నుండి విజయవాడ ఇంధిరాగాంధీ మున్సిపల్ స్టేడియంకు వచ్చే వాహనాలు వారధి–నేతాజీ బ్రిడ్జి–వెటర్నరీ జంక్షన్–ఆర్.టి.ఏ. జంక్షన్‌కు వచ్చి, ఆర్.టి.ఏ. జంక్షన్ నుండి రెడ్ సర్కిల్ మధ్య వారి వాహనాలు నిలుపుకుని, దీక్షకు వచ్చే వారు స్టేడియం వెస్ట్ గేట్ నుండి లోనికి ప్రవేశించాలి. సదరు వాహనాలు అన్నీ కూడా రెడ్ సర్కిల్–పుష్పాహోటల్ సెంటర్–సీతారామపురం జంక్షన్ (దీప్తి)–కొత్త వంతెన–ఫుడ్ జంక్షన్ మీదుగా బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో ప్రవేశించి, బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో పార్క్ చేయాలి. పై వాహనాలు తిరిగి వెళ్ళేటప్పుడు బి.ఆర్.టి.ఎస్. రోడ్డు–పడవలరేవు–చుట్టుగుంట–విశాలాంధ్ర రోడ్డు–శిఖామణి సెంటర్–వాటర్ ట్యాంక్ రోడ్డులో స్టేడియం ఈస్ట్ గేట్ వద్ద సదరు వాహనాలలో వచ్చిన వారిని ఎక్కించుకుని గమ్యస్థానాలకు వెళ్ళాలి.

3) ది.20.04.2018న మధ్యాహ్నం 1.30 గంటలకు గుంటూరు జిల్లా నుండి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంకు వచ్చే వాహనాలు వారధి–నేతాజీ బ్రిడ్జి–వెటర్నరీ జంక్షన్–ఆర్.టి.ఏ. జంక్షన్‌కు వచ్చి, ఆర్.టి.ఏ. జంక్షన్ నుండి రెడ్ సర్కిల్ మధ్య వారి వాహనాలు నిలుపుకుని దీక్షకు వచ్చే వారు స్టేడియం వెస్ట్ గేట్ నుండి లోనికి ప్రవేశించాలి. సదరు వాహనాలు అన్నీ కూడా రెడ్ సర్కిల్ మీదుగా పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నందు (స్టేట్ గెస్ట్‌హౌస్ వైపు), పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నందు (రైతుబజార్ ప్రక్కన) ఆలిండియా రేడియో రోడ్డు, కృష్ణలంక ఫీడర్ రోడ్డు (గీతానగర్ కట్ట వద్ద) పార్కింగ్ చేసుకోవాలి. ఆ వాహనాలు అన్నీ కూడా తిరిగి వెళ్ళేటప్పుడు రెడ్ సర్కిల్–శిఖామణి సెంటర్–వాటర్ ట్యాంక్ రోడ్డులో స్టేడియం ఈస్ట్ గేట్ వద్ద సదరు వాహనాలలో వచ్చిన వారిని ఎక్కించుకుని గమ్య స్థానాలకు చేరుకోవాలి.

*(మిగతా 2వ పేజీలో ...)*

4) ది.20.04.2018న సాయంత్రం 4 గంటలకు కృష్ణాజిల్లా వివిధ ప్రాంతాల నుండి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంకు వచ్చే వాహనాలు బెంజ్‌సర్కిల్–ఆర్.టి.ఏ. జంక్షన్ మరియు పి.సి.ఆర్.–ఆర్.టి.ఏ. జంక్షన్‌కు చేరుకుని స్టేడియం వెస్ట్ గేట్ వద్ద వారి వాహనాలు నిలుపుకుని దీక్షకు వచ్చే వారు స్టేడియం వెస్ట్ గేట్ నుండి లోనికి ప్రవేశించాలి. సదరు వాహనాలు అన్నీ కూడా రెడ్ సర్కిల్–పుష్పాహోటల్ సెంటర్–సీతారామపురం జంక్షన్ (దీప్తి)–కొత్త వంతెన–ఫుడ్ జంక్షన్ మీదుగా బి.ఆర్.టి.ఎస్. రోడ్డులోనికి ప్రవేశించి, బి.ఆర్.టి.ఎస్. సెంటర్‌లో పార్కింగ్ చేసుకోవాలి. పై వాహనాలు తిరిగి వెళ్ళేటప్పుడు బి.ఆర్.టి.ఎస్. రోడ్డు–పడవలరేవు–చుట్టుగుంట–విశాలాంధ్ర రోడ్డు–శిఖామణి సెంటర్–వాటర్ ట్యాంక్ రోడ్డులో స్టేడియం ఈస్ట్ గేట్ వద్ద సదరు వాహనాలలో వచ్చిన వారిని ఎక్కించుకుని గమ్య స్థానాలకు చేరుకోవాలి.

5) ది.20.04.2018న సాయంత్రం 4 గంటలకు ఉద్యోగస్తులు మరియు ఇతర సంఘాల నుండి వచ్చే వాహనాలు బెంజ్‌సర్కిల్–ఆర్.టి.ఏ. జంక్షన్ మరియు పి.సి.ఆర్.–ఆర్.టి.ఏ. జంక్షన్‌కు చేరుకుని స్టేడియం వెస్ట్ గేట్ వద్ద–వారి వాహనాలను నిలుపుకుని, దీక్షకు వచ్చే వారు స్టేడియం వెస్ట్‌గేట్ నుండి లోనికి ప్రవేశించాలి. సదరు వాహనాలు అన్నీ కూడా రెడ్‌సర్కిల్ మీదుగా బి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నందు (స్టేట్ గెస్ట్‌హౌస్ వైపు), పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నందు (రైతుబజార్ ప్రక్కన) ఆలిండియా రోడ్డు, కృష్ణలంక ఫీడర్ రోడ్డు (గీతానగర్ కట్ట వద్ద) పార్కింగ్ చేసుకోవాలి. ఆ వాహనాలు అన్నీ కూడా తిరిగి వెళ్ళేటప్పుడు రెడ్‌సర్కిల్–శిఖామణి సెంటర్–వాటర్‌ట్యాంక్ రోడ్డులో స్టేడియం ఈస్ట్ గేట్ వద్ద సదరు వాహనాలలో వచ్చిన వారిని ఎక్కించుకుని గమ్యస్థానాలకు చేరుకోవాలి.

⇨ **భారీ వాహనాలు మరియు లారీల మళ్ళింపులు**

అన్ని భారీ వాహనాలు మరియు లారీలను ది.20.04.2018న తెల్లవారు జామున 3 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఈ క్రింది సూచించిన విధంగా మళ్ళించడం జరుగుతుంది.

(1) **విశాఖపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలను:–**

1) హనుమాన్ జంక్షన్ – నూజివీడు–మైలవరం– ఇబ్రహీపట్నం మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

2) హనుమాన్ జంక్షన్ నుండి నూజివీడు–విస్సన్నపేట–కల్లూరు–వైరా–మరియు ఖమ్మం మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

3) దేవరపల్లి – సత్తుపల్లి – తల్లాడ – ఖమ్మం – సూర్యాపేట మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

(2) **హైదరాబాద్ వైపు నుండి విజయవాడ మీదుగా విశాఖపట్నంకు వెళ్ళే వాహనాలను:–**

1) హైదరాబాద్– ఇబ్రహీపట్నం –మైలవరం– నూజివీడు – హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

2) హైదరాబాద్– సూర్యాపేట – ఖమ్మం –వైరా– కల్లూరు– విస్సన్నపేట– నూజివీడు– హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

3) హైదరాబాద్ – సూర్యాపేట– ఖమ్మం – తల్లాడ –సత్తుపల్లి – దేవరపల్లి మీదుగా విశాఖపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

*(మిగతా 3వ పేజీలో ...)*

(3) **విశాఖపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా చెన్నైకు వెళ్ళే వాహనాలను:-**
హనుమాన్ జంక్షన్ నుండి గుడివాడ-పామర్రు-చల్లపల్లి-అవనిగడ్డ-బాపట్ల - ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్ళించడం జరుగుతుంది.

(4) **చెన్నై వైపు నుండి విజయవాడ మీదుగా విశాఖపట్నంకు వెళ్ళే వాహనాలను:-**
ఒంగోలు- త్రోవగుంట - బాపట్ల - అవనిగడ్డ - చల్లపల్లి- పామర్రు - గుడివాడ- హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

(5) **హైదరాబాద్ వైపు నుండి విజయవాడ మీదుగా చెన్నైకు వెళ్ళే వాహనాలను:-**
నార్కెట్‌పల్లి - నల్గొండ - మిర్యాలగూడ - పిడుగురాళ్ళ - అద్దంకి - మేదరమెట్ల - ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్ళించడం జరుగుతుంది.

(6) **గుంటూరు వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలను:-**
గుంటూరు- సత్తెన పల్లి -పిడుగురాళ్ళ -మిర్యాలగూడ - నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

(7) **హైదరాబాద్ వైపు నుండి విజయవాడ మీదుగా గుంటూరు వెళ్ళే వాహనాలను:-**
నార్కెట్‌పల్లి - మిర్యాలగూడ - పిడుగురాళ్ళ - సత్తెనపల్లి మీదుగా గుంటూరుకు మళ్ళించడం జరుగుతుంది.

(8) **మచిలీపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా చెన్నైకు వెళ్ళే వాహనాలను:-**
మచిలిపట్నం -పామర్రు- చల్లపల్లి- అవనిగడ్డ - బాపట్ల - ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్ళించడం జరుగుతుంది.

(9) **చెన్నై వైపు నుండి విజయవాడ మీదుగా మచిలిపట్నంకు వెళ్ళే వాహనాలను:-**
ఒంగోలు- బాపట్ల - అవనిగడ్డ -చల్లపల్లి- పామర్రు మీదుగా మచిలిపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

(10) **మచిలిపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలను:-**
మచిలిపట్నం -పామర్రు- హనుమాన్ జంక్షన్ నుండి నూజివీడు-విస్సన్నపేట-కల్లూరు-వైరా- ఖమ్మం - సూర్యాపేట మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

(11) **హైదరాబాద్ వైపు నుండి విజయవాడ మీదుగా మచిలిపట్నంకు వెళ్ళే వాహనాలను:-**
హైదరాబాదు - సూర్యారావుపేట - ఖమ్మం -వైరా -కల్లూరు - విస్సన్నపేట - నూజివీడు- హనుమాన్ జంక్షన్ -పామర్రు మీదుగా మచిలిపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

కావున ది. 20. 04. 2018న 'ధర్మపోరాట దీక్ష' కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ అవాంతరాలు, ప్రజలకు ఇబ్బందులు సాధ్యమైనంత కనీస స్థాయిలో ఉండేందుకు గాను చేపట్టిన ట్రాఫిక్ మళ్ళింపు చర్యలను నగర ప్రజలందరు గమనించి పోలీస్ శాఖకు సహకరించగలరని మనవి.

**డిప్యూటీ పోలీస్ కమీషనర్**
**ట్రాఫిక్ డివిజన్**
**విజయవాడ సిటీ**